

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 139 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 20, ఏప్రిల్ 2026 | పేజీలు 6 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# సచివాలయ సేవల్లో.. సమస్యల పర్వం!

సచివాలయంలో పేరుకుపోతున్న సమస్యలు

అధికారుల సమన్వయ లోపంని స్పష్టంగా కనిపిస్తుంది

సమయపాలనతో పాటు సమస్యల పరిష్కార జాప్యంకు అధికారులదే బాధ్యత

పేదోళ్లకు దక్కని సచివాలయ అనుమతులు

రాష్ట్ర సేవలను ప్రభావితం చేయలేకపోతున్న సచివాలయం

అన్ని శాఖల కమిషనర్లు సచివాలయానికి పరిమిత మైపోతున్నారు

ముఖ్యనేతల సేవలు మూలుగుతున్నాయి

ప్రధాన శాఖల సేవలు ప్రభావితం చేయలేకపోతున్నాయి

సంక్షేమ శాఖలన్నీ ప్రధాన నాయకుల గుప్పిట్లోలోనే ఉన్నాయి

సామాన్యులను సచివాలయ కార్యాలయం చుట్టూ తిప్పిస్తున్నారు

మంత్రులు సామాన్యులను కలిసే ప్రసక్తే కనిపించడం లేదు

సాధారణ ప్రజలను అధికారులు చిదరించుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి


రాష్ట్రవ్యాప్తంగా అంతరించిపోతున్న సచివాలయ సేవలు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రతిరోజు రాత్రి వేళల్లో తల తలలాడే వెలుగులతో ప్రకాశవంతమైన వెలుగును వెదజిమ్ముతుందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.ఎంతో ఆకర్షవంతమైన సచివాలయం ప్రజాసేవలను విస్మరిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అన్నారు.సచివాలయంలోనికి అనుమతుల విషయంలో కఠినాతి కఠినమైన నిర్ణయాలు ఉండడం వల్ల సాధారణ ప్రజలు సచివాలయానికి నేరుగా రాలేకపోతున్నారని అధికారులను గాని మంత్రులను గాని కలవలేకపోతున్నారని వాటి వల్ల ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడుతుండడం సహజంగా మారిపోయిందన్నారు.కొన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లు ప్రజా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం మార్గాలను చూపిస్తూ సమస్యలను పట్నం వైపు దాటవేయకుండా జిల్లా పరిధిలోనే పరిష్కరిస్తూ ప్రజలకు మేలు చేస్తుండగా మరికొన్ని జిల్లాలలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తూ చిన్న సమస్యలను కూడా ప్రభుత్వం వైపు నెట్టివేస్తూ సచివాలయ కార్యాలయపు ఉన్నత అధికారుల వైపు తోసి వేయడం సచివాలయం చుట్టూ అనేకసార్లు తిరిగే విధంగా చేస్తూ ఉండడమే కాకుండా అధికారుల అసమర్ధతను కప్పిపుచ్చుకుంటూ ప్రభుత్వం వైపు సమస్యలను నెట్టివేయడం ప్రజాసేవ పట్ల

- మిగతా 2లో..



## తెలంగాణలో 9 మంది ఐపీఎస్‌లకు స్థానచలనం

అదనపు ఎస్పీ స్థాయిలో జరిగిన కీలక మార్పులు

శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

వివిధ జిల్లాలకు కొత్త అధికారులను నియమిస్తూ ఆదేశాలు




2

## ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యం... పేదల ప్రాణాలతో ఆట!

హన్మకొండ సమీప పీహెచ్‌సీలో సేవలు శూన్యం

ప్రయివేట్ ప్రాక్టీస్‌లో ఫుల్ బిజీ

జీతం ప్రభుత్వ ధవాఖానలో...

పని మాత్రం స్వంత హాస్పిటల్‌లో !




2

## దక్షిణాదిపై 'ఢిల్లీ' దండయాత్ర

2

2029 లక్ష్యంగా బీజేపీ కొత్త వ్యూహం!

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్ష

సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

4






## కోడి " ఇ "కలకు కొత్త కలర్

హాస్టల్స్ అవినీతిపై భిన్న అభిప్రాయాల వెల్లువ

ఉన్నతాధికారుల కాళ్ళవేళ్ళాపడి కమిటీలో "ఇ"రికిన ఇస్తారు

ఆచార్య ప్రసాద్ కమిటీ నివేదిక తర్వాత బిల్స్ సెటిల్మెంట్ ఉత్త భూటకం

అవినీతి చేసిన హాస్టల్ డైరెక్టర్ ను వదిలేసి జేడీలను వేధిస్తున్నారు

మొదట ఇస్తారు అవినీతి కమిటీ నివేదికను తెప్పించండి

ఇస్తారుపై వేయబడిన కమిటీ నివేదికను మాయం చేసినోళ్ళను కఠినంగా శిక్షించాలి

క్రమశిక్షణ కలిగిన ముగ్గురు కమిటీ సభ్యులు తప్పుడు బిల్స్ కు తలొగ్గుతున్నారా !

పాత బిల్స్ కు కొత్త కలర్ వేసిన మూర్ఖుడు ఎవరు

దొంగ బిల్స్ సిద్ధపాటు జంతుపనేనా

"హాస్టల్స్ అవినీతిపై జై బీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు"

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# దక్షిణాదిపై 'ఢిల్లీ' దండయాత్ర

**2029 లక్ష్యంగా బీజేపీ కొత్త వ్యూహం!**




**(న్యూఢిల్లీ జై భీమ్ న్యూస్)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అకస్మాత్తుగా మహిళా బిల్లును తెరపైకి తీసుకురావడం వెనుక కేవలం మహిళా సాధికారత మాత్రమే ఉందా? లేక రాబోయే పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోబోతున్నాయనే నిజాన్ని దాచే ప్రయత్నం జరుగుతోందా? ఇప్పుడు ఇదే అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**1. పునర్విభజన సెగ: జనాభా నియంత్రణే శాపమా**

1970ల నుండి దక్షిణాది రాష్ట్రాలు (తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ) కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయి. కానీ, ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా విపరీతంగా పెరిగింది. ప్రమాదం: 2026 తర్వాత జరిగే పునర్విభజనలో జనాభా ప్రాతిపదికన ఎంపీ సీట్లు కేటాయిస్తే, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు సీట్లు పెరుగుతాయి. దక్షిణాది నష్టం : అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గడమో లేదా ఉన్నవి అలాగే ఉండి ప్రాధాన్యత కోల్పోవడమో జరుగుతుంది. అంటే, దక్షిణాది మద్దతు లేకుండానే కేవలం ఉత్తరాది సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం బీజేపీకి దక్కుతుంది. 2. మహిళా బిల్లు – ఒక 'పొలిటికల్ మాస్టర్ స్ట్రోక్'?లిబీజేపీ ఇప్పుడు మహిళా బిల్లును పాస్ చేయడం వెనుక ఒక బలమైన లింక్ ఉంది. ఈ బిల్లు అమలు కావాలంటే ముందుగా(జనగణన) మరియు పునర్విభజన జరగాలి. 3. దక్షిణాది ఐక్యత.. ఆంధ్రప్రదేశ్ మినహాయింపు? ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్ మరియు కర్ణాటక నేతలు గొంతు ఎత్తుతున్నారు.

ఆంధ్రప్రదేశ్:

ఇక్కడి రాజకీయాలు పూర్తిగా బీజేపీ చుట్టూ తిరుగుతున్నాయి. అధికారంలో ఉన్న వైసీపీ (వైస్సార్సీపీ ) కేంద్రానికి వ్యతిరేకంగా వెళ్ళడానికి సిద్ధంగా లేదు. మరోవైపు, ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ (టీడీపీ ) మరియు జనసేన (జనసేన ) ఇప్పటికే బీజేపీతో పొత్తు పెట్టుకున్నాయి (న్ డి ఎ లో భాగంగా ఉన్నాయి). దీనివల్ల, నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఏపీకి జరిగే నష్టం గురించి ఆ పార్టీలు బలంగా మాట్లాడలేని పరిస్థితి నెలకొంది. దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం జరిగే పోరాటంలో ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యం దాదాపుగా శూన్యమైంది.

**2029: దక్షిణాది లేని భారత్**

బీజేపీ వ్యూహం ప్రకారం.. 2029 నాటికి లోక్‌సభ సీట్ల సంఖ్య 800 దాటే అవకాశం ఉంది. ఇందులో మెజారిటీ సీట్లు హిందీ బెల్ట్ (నార్త్ ఇండియా) నుండే వస్తాయి. ?"దక్షిణాది రాష్ట్రాల సమ్మతి లేకుండా, వారి ప్రాతినిధ్యం లేకుండానే దేశాన్ని ఏలవచ్చు" అనే ధీమాను బీజేపీ పెంచుకుంటోందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అభివృద్ధి చెందిన రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. మహిళా బిల్లును ఆశగా చూపిస్తూ, దక్షిణాది రాజకీయ అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరిగితే, అది దేశ సమగ్రతకే ప్రమాదకరం. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ (అక్కడి అన్ని ప్రధాన పార్టీలు బీజేపీ అనుకూల వైఖరితో ఉన్నందున) ఈ విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయకపోతే, భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. 2029లో దక్షిణాది ఓటర్లు బీజేపీకి ఎలా బుద్ధి చెబుతారో లేదా బీజేపీ తన వ్యూహాన్ని ఎలా మలుచుకుంటుందో వేచి చూడాలి.

# తెలంగాణలో 9 మంది ఐపీఎస్‌లకు స్థానచలనం

## అదనపు ఎస్పీ స్థాయిలో జరిగిన కీలక మార్పులు

## శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## వివిధ జిల్లాలకు కొత్త అధికారులను నియమిస్తూ ఆదేశాలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ పోలీస్ శాఖలో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదనపు ఎస్పీ (ఏఎస్పీ) స్థాయిలో ఉన్న 9 మంది అధికారులను బదిలీ చేస్తూ నిన్న రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. కామారెడ్డి ఏఎస్పీగా ఉన్న బొక్కా చైతన్యరెడ్డిని సంగారెడ్డి అదనపు ఎస్పీగా, జనగామ ఏఎస్పీ పందిరి చేతన్ నితిన్‌ను జగిత్యాల ఏఎస్పీగా నియమించారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్‌ను మెదక్ ఏఎస్పీగా, వరంగల్ ఏఎస్పీ నగ్రాలె శుభమ్ ప్రకాశ్‌ను నిజామాబాద్ అదనపు డీసీపీగా బదిలీ చేశారు. భైంసా అదనపు ఎస్పీ రాజేశ్ మీనాను వనపర్తి ఏఎస్పీగా నియమించారు. ఇక, ఆసిఫాబాద్ ఏఎస్పీ ఎస్. చిత్తరంజన్, ఆదిలాబాద్ ఏఎస్పీ పి. మౌనికలను అదే జిల్లాల్లో అదనపు ఎస్పీ (అడ్మిన్) పోస్టుల్లో నియమించారు. నిర్మల్ ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్ భైంసా ఏఎస్పీ (ఎస్‌డీపీఓ)గా, వేములవాడ ఏఎస్పీ రుత్విక్‌సాయి ఉట్నూర్ ఏఎస్పీ (ఎస్‌డీపీఓ)గా బదిలీ అయ్యారు. బదిలీ అయిన అధికారులు వెంటనే కొత్త బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# సచివాలయ సేవల్లో సమస్యల పర్వం

మొదటి పేజీ తరువాయి

కక్షపూరిత వైఖరిని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శాఖలో ఉన్నతాధికారులైన కమిషనర్లు ఉప కమిషనర్లు సెక్రెటరీలు ప్రభుత్వ పెద్దలకు నిత్యం అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతో సచివాలయ కార్యాలయంలోనే ఆయా శాఖల అధికారులకు కార్యాలయాలు ఏర్పాటు చేసి సచివాలయం సాక్షిగా ప్రతి సమావేశం ఆధారంగా ప్రజలకు సేవలు అందించాలని ఉన్నతాధికారులందరినీ సచివాలయ గుప్పిట్లో పెట్టినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమిషనరేట్ కార్యాలయాలు సెక్రటరీ కార్యాలయాలు విలవిలబోతు గతంలో మాదిరిగా ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ ఉన్నత అధికారులను కలుసుకునే అవకాశం లేకుండా పోతుందన్నారు.మరోవైపు అధికారులు బిజీగా ఉన్నామంటూ సమస్యల పరిష్కారదారులైన సాధారణ ప్రజలను కలవకుండా ముఖం చాటేస్తుండడం బాధాకరం అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంతో దూరం నుండి ప్రయాసపడి వాళ్ళ సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుందేమోనని ఎంతో ఆశతో సచివాలయ కార్యాలయానికి వస్తున్న ప్రజలకు జిల్లా స్థాయి అధికారులు చూపిస్తున్న నిరాశే మిగులుతుందన్నారు.ప్రతి జిల్లా వ్యాప్తంగా ఉన్న మంత్రులు రాష్ట్ర పరిధిలోని సేవలను క్షేత్రస్థాయిలో పరీక్షించాల్సి ఉంటుండగా ప్రజా సమస్యల పట్ల మంత్రులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేని వ్యవహార శైలిని కొనసాగిస్తున్నారని మంత్రులపై ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు పెరిగిపోతున్నాయన్నారు.ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశం ఇటు అధికారులకు అటు నాయకులకు లేకపోవడం ఒకింత బాధగా ఉందన్నారు.ఒక్కొక్క అధికారి రెండేసి మూడేసి అధికార ఇన్చార్జి పదవుల్లో కొనసాగుతూ ప్రజాసేవకు కట్టుబడి ఉన్నామనడం భావించదగిన విషయం కాదన్నారు.నాయకుల తీరు కూడా అదే పద్ధతిలో కొనసాగుతుండడం రెండేసి మూడేసి పదవులలో కొనసాగుతూ ప్రజాసేవను కుంటుపడేస్తున్నారని ఏ శాఖకు సరైన న్యాయం చేయకపోవడం వల్ల ప్రజలకు మేలు జరగడం కష్టతరంగా మారిపోయిందన్నారు.స్వయంగా సీఎం స్థాయి లాంటి నాయకుడు వందలసార్లు సమస్యల పరిష్కార మార్గాల కోసం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయిలో ఆదేశాలు చేస్తున్నప్పటికీ అధికారులు ప్రజలను పట్టించుకోకపోవడం ప్రజాసేవ ఎలా అవుతుంది అంటూ గుర్తు చేశారు.కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలు నిర్వహిస్తూ ప్రజాసేవ పట్ల కఠినమైన దిశా నిర్దేశం చేస్తున్నప్పటికిని చిన్న చిన్న సమస్యలను కూడా ప్రభుత్వం వైపు నెట్టివేస్తూ సమస్యల పరిష్కారం పట్ల అధికారులు తప్పించుకోవడం ఉన్నత సాయి వీడియో కాన్ఫరెన్స్ సూచనలకు విలువ లేకుండా పోతుందన్నారు.జిల్లా స్థాయిలోనే సమస్యలు పరిష్కరించబడకపోతే రాష్ట్రస్థాయిలో పరిష్కరించబడే ఆస్కారాలు ఎలా కనిపిస్తాయన్నారు.ఉన్నత అధికారుల వైపు సమస్యలు నెడుతున్న అధికారులే సమస్య పరిష్కారాలు చూపించాల్సి వచ్చినప్పుడు సచివాలయ అధికారులు జిల్లా స్థాయి అధికారులచే తప్పుతోపడుతున్నారని దానివల్ల లక్షలాది సమస్యలు పరిష్కారం కాకుండా ప్రభుత్వం ముందు సవాల్ విసురుతున్నాయన్నారు. జిల్లాస్థాయి అధికారులు చేయవలసిన పని సరైన పద్ధతిలో చేసినట్లయితే సమస్యలు సచివాలయం దాకా ఎందుకు వెలుతాయి అంటూ తీవ్రంగా మందలించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసేవకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలతో కలకలలాడాల్సిన సచివాలయం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సాధారణ ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం అనేది అన్ని శాఖల ఉన్నతాధికారులను సచివాలయంలో పెట్టుకోవడం వల్లే ఇంత తిప్పల జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు అన్నారు.ఒకవైపు సమస్యల పరిష్కారం దొరకక మరోవైపు సచివాలయ లోపలికి అనుమతులు అందక ఇంకొక వైపు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోక ఎవరి ఇష్టం వచ్చిన తరీకాలో వాళ్లు ప్రజల జీవితాలను ఆడుకోవడం ఏమాత్రం సహించలేనిది అన్నారు.ఒకవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటలాడుతుందని తీవ్రస్థాయిలో విమర్శిస్తుండగా మరోవైపు ప్రభుత్వంలోని ప్రధాన నాయకులు ప్రభుత్వం ప్రజలకు సరైన విధంగా సేవలు అందించడం లేదని అంగీకరిస్తూ బహిరంగంగా మాట్లాడే పరిస్థితికి రావడం ఇదంతా కేవలం సాధారణ ప్రజలు సచివాలయం వైపు బాటలు పడుతున్నందునే జరుగుతున్నట్లుగా స్పష్టంగా అర్థమవుతుందన్నారు.జిల్లా స్థాయి అధికారులు అంతా అవినీతికి పాల్పడుతున్నందునే అక్రమ మార్గ వ్యక్తులకు ఎక్కువ సహాయ సహకారాలు లభిస్తున్నాయని దానివల్ల సాధారణ ప్రజల సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతూ అధికార కార్యాలయంలో చుట్టూ తిరగలేక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వంపై నిందలు వేస్తూనే ప్రజలకు సేవలు అందిస్తున్నామని బాహాటంగా ప్రకటిస్తున్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఇన్ని లక్షల సమస్యలు ఎందుకు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం తరపున సేవలందించబడే ప్రతి సంక్షేమంలో అత్యుత్తమమైన సేవలు ఏ సంక్షేమంలో జరుగుతున్నాయో నాయకులు గానీ ఉన్నతాధికారులు గాని తెలపాల్సిన అవసరం ఉందన్నారు.కేవలం సాధారణ ప్రజలను మాత్రమే బాధలకు గురి చేస్తాము సమస్యలు పరిష్కరించకుండా వేధిస్తాము అనే పద్ధతిలో ప్రభుత్వ పాలన నడుస్తుందని దానికి కేంద్ర బిందువుగా అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని మంత్రులు గాని సచివాలయాన్ని ఉపయోగించుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు దద్దరిల్లుతున్నాయన్నారు. అధికారుల నీతి సజావుగా ఉన్న సమస్యలను కూడా పరిష్కరించకుండా కొరివీలు పెడుతూ మానసికంగా శారీరకంగా ఆర్థికంగా వేధించడం ఏదైతే ఉందో అధికారుల మనస్సాక్షికే వదిలేయాలన్నారు.మరోవైపు ప్రతి జిల్లా స్థాయి అధికారి అవినీతికి కక్కుర్తి పడుతున్నందు వల్లనే సచివాలయ కార్యాలయం సమస్యల పరిష్కారానికి సరియైన మార్గాలను ఎంచుకోలేకపోతుందని జిల్లా అధికారులు నివేదించిన నివేదికల ఆధారంగానే సచివాలయంలో సమస్యలు పరిష్కరించపడాల్సి ఉంటుండగా జిల్లా స్థాయి అధికారులు అక్రమార్కుల ఫైళ్లను సక్రమ మార్గంలో రాసిపెట్టి సచివాలయ కార్యాలయాన్ని పంపిస్తున్నప్పుడు జిల్లాస్థాయి అధికారులే సచివాలయ కార్యాలయాన్ని తీవ్రమైన బదనంపాలు చేస్తున్నారని దాని అంతటికి కారణం ప్రతి జిల్లా స్థాయిలో పనిచేస్తున్న ఉన్నతాధికారితో పాటు కిందిస్థాయి అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.కొన్ని జిల్లాల్లో ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు జిల్లాకు ఒక్కరిద్దరూ ప్రజా ప్రతినిధులు విస్తృతంగా సేవలు చేస్తూ ప్రజలకు న్యాయం చేస్తుంటే మరికొన్ని జిల్లాలలో అదే ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలను చిత్రహింసలు పెడుతున్నారని హెచ్చరించారు.క్రమశిక్షణతో కూడిన పరిపాలనను అందిస్తామని ప్రమాణ పూర్వకంగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రజలను వేధిస్తుందని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నప్పటికిని ఇటు అధికారులు ప్రజాప్రతినిధులు మేలుకోకపోవడం విచారంగా ఉందన్నారు ఏ శాఖలో చూసిన కుప్పలగుప్పలుగా సమస్యల ఫైళ్లు మూలుగుతూ పరిష్కార మార్గాలకు సమాధానాలు ఇవ్వండి అంటూ సవాల్ విసురుతున్నాయన్నారు.ఉన్నోడు ఉన్నోనికే సహాయపడ్డట్టు,లేనోన్ని ఉన్నోడు నాశనం చేస్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా ఒక క్రమ పద్ధతిలో వ్యాపార దందా నడుస్తుందని అది భూకబ్జాల పర్వం నుండి మొదలుకొని ప్రతి విషయంలో అధికార కార్యాలయాలను కుదిపేస్తుందని తెలిపారు.ఇకనైనా సాధారణ ప్రజల గోస పట్టించుకోండంటూ సచివాలయ అధికారులకు ప్రభుత్వ పెద్దలకు జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు సూచిస్తూనే కష్టపడి పని చేసే అధికారుల ఆత్మగౌరవాన్ని ఎవరు శంకించలేరని తెలుపుతూ ఉన్నత అధికార హోదాలో అధికార నిర్లక్ష్యాన్ని అధికార దుర్వినియోగాన్ని అధికార అవినీతిని అధికార అసహనాన్ని ప్రదర్శించే ఉన్నతాధికారుల పట్ల సాధారణ ప్రజలు ఏమీ చేయలేకపోవచ్చు గాని ప్రతి అధికారైన ప్రతి నాయకుడైన ఆత్మగౌరవం ముందు ప్రతిరోజు దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు.మనం చేసే మంచి కలకాలం నిలబడుతుంది అనేది ఎంత గొప్ప అనుభూతిని కలగజేస్తుందో మనం చేసే చెడు కూడా సమాజాన్ని అంతటి నాశనకూపంలోనికి నెట్టివేస్తుందన్నది ప్రతి ఒక్కరు గమనించాల్సి ఉంటుందన్నారు.అధికార దాహమే ప్రజాసేవకు ఆటంకమైతే దాని తొలగించడం ప్రజలకు పెద్ద కష్టం కాదన్నారు.అధికారులరా మేల్కొనండి పేద ప్రజల పక్షాన సహాయపడండి అంటూ కోరారు.

# ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యం... పేదల ప్రాణాలతో ఆట!

**హన్మకొండ సమీప పీహెచ్‌సీలో సేవలు శూన్యం**
**ప్రయివేట్ ప్రాక్టీస్‌లో ఫుల్ బిజీ**
**జీతం ప్రభుత్వ ధవాఖానలో... పని మాత్రం స్వంత హాస్పిటల్‌లో!**


**హన్మకొండ, 19 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సి)లో ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య వైఖరి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్య సేవలు పూర్తిగా కుప్పకూలిన పరిస్థితి నెలకొంది. విధుల్లో ఉండాల్సిన డాక్టర్లు ఆసుపత్రిలో కనిపించకపోవడం, సమయపాలన పాటించకపోవడం, మరోవైపు ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రం రెగ్యులర్‌గా సేవలు అందిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటలకు విధుల్లో హాజరుకావాల్సిన డాక్టర్లు ఆసుపత్రికి సమయానికి రాకపోవడం సాధారణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. కొందరు మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత మాత్రమే వచ్చి కొద్ది సేపట్లోనే వెళ్లిపోతారని, మరికొందరు అసలు విధులకు హాజరుకాకపోవడంతో ఆసుపత్రి ఖాళీ కుర్చీలతో కనిపిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల చిన్న చిన్న వ్యాధులతో వచ్చిన పేద ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కనిపించని డాక్టర్లు సమీపంలోని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో మాత్రం బిజీగా సేవలు అందిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేట్ ప్రాక్టీస్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "జీతం ప్రభుత్వంలో తీసుకుంటారు... సేవ మాత్రం ప్రైవేట్‌లో ఇస్తారు... ఇది న్యాయమా?" అంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ప్రధాన ఆరోగ్య కేంద్రానికే పరిమితం కాకుండా సబ్ సెంటర్లలో కూడా ఇదే దుస్థితి కొనసాగుతున్నట్టు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు కనీస చికిత్స కోసం కూడా పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర సమయంలో వైద్య సాయం అందకపోవడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ఈ వ్యవహారం చాలా కాలంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పై అధికారుల అండదండలు ఉండటంతోనే డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. "మేము ఉదయం నుంచే ఆసుపత్రికి వస్తాం... కానీ డాక్టర్ ఎప్పుడొస్తాడో తెలియదు. పేద వాళ్లం కాబట్టి ప్రైవేట్‌కు వెళ్లలేం. ఇక్కడే వేచి ఉండి ఇబ్బందులు పడుతున్నాం" అని బాధితులు వాపోతున్నారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమయానికి వైద్య సేవలు అందేలా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేద ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలు, బాధ్యుల పాత్ర, మరిన్ని సంచలన అంశాలతో త్వరలో...

# తెలంగాణ జాగృతి హన్మకొండ జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా చిర్ర లలిత కుమారి నియామకం

**హన్మకొండ, 19 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ జాగృతి సంస్థలో కీలక బాధ్యతలు చేపట్టే క్రమంలో హన్మకొండ జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా చిర్ర లలిత కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో సమన్వయం, కార్యకర్తల మధ్య సమగ్ర సహకారం పెంపొందించడం, అలాగే పార్టీ విధివిధానాలను జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వంటి బాధ్యతలను లలిత కుమారి నిర్వహిస్తారని తెలిపారు. ఇక తన నియామకంపై స్పందించిన చిర్ర లలిత కుమారి, ఇలాంటి గొప్ప అవకాశాన్ని కల్పించిన కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానని, తనపై నమ్మకం ఉంచిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నియామకం ద్వారా జిల్లా స్థాయిలో తెలంగాణ జాగృతి కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.



# ఘనంగా నిర్వహించబడిన పూర్వ విద్యార్థుల సమ్మేళణం







**భవిష్యత్తును నింపిన కళాశాలకు బాధ్యతగా రుణం తీర్చుకోవాలి**
**విద్యార్థుల ఎదుగుదలలో కళాశాల కీలకం**
**ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో అలుమ్ని మీట్‌ను ఉత్సాహభరితంగా విజయవంతంగా నిర్వహించింది. వివిధ విభాగాలకు చెందిన పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు (అలుమ్నీ) ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వారు అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో సూచనలు అందించడంతో పాటు, భవిష్యత్‌లో విజయాన్ని సాధించడానికి కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. బీటెక్ పూర్తయ్యాక కూడా కళాశాలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని, జూనియర్లకు సహాయం చేసి వారిని ప్రోత్సహించాలని సూచించారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా నిలిచి వారి భవిష్యత్‌ను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ అలుమ్నీలు ప్రస్తుతం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్లు, ఏపీ ట్రాన్స్కో , సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో మేనేజర్లు, టిజిహెచ్ సిసిలో ఏఈ లు, కాడ్ రంగంలో నిపుణులుగా వివిధ ప్రతిష్టాత్మక స్థానాల్లో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కేయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసించి కోర్సును పూర్తి చేసుకొని వివిధ ప్రభుత్వ శాఖలలో వివిధ ప్రైవేట్ శాఖలో వివిధ ఐటి రంగాలలో ప్రావీణ్యతను చాటుకుంటూ ఉన్నత హోదాను కలిగిన విద్యార్థులందరినీ అభినందిస్తున్నానని తెలిపారు.ప్రస్తుతం ఇంజనీరింగ్ విద్యకు ఎంతో విలువ ఉందని దానిని ఉన్నతమైన స్థాయిలో సద్వినియోగపరుచుకోవడం కోసం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఎల్లప్పుడూ సలహాలు సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు.ఇంజనీరింగ్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపక బృందం విద్యార్థుల చదువుతోపాటు క్రమశిక్షణను కూడా పెంపొందించబడే విధంగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు.కాకతీయ యూనివర్సిటీ విద్యారంగంలో ఇంజనీరింగ్ విద్య ఎంతో ప్రావీణ్యతతో కూడుకున్నదని దానిని ఉన్నతమైన భావాలతో సరైన మార్గంలో ఉపయోగించుకోగలిగినప్పుడు కళాశాలకు అత్యుత్తమమైన పేరు వస్తుందని దానివల్ల విశ్వవిద్యాలయం అనేక మంది విద్యార్థులకు భవిష్యత్తును ఇవ్వగలుగుతుందని తెలిపారు.ఇంజనీరింగ్ విద్యార్థులు కఠోరమైన క్రమశిక్షణతో కష్టపడి చదువుకోవాలని తెలుపుతూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉన్న విద్యార్థులు అందరూ కళాశాల అభివృద్ధి నిర్మాణంలో పాలిభాగస్తులు కావాలని తెలిపారు.ఆశించిన స్థాయి ఫలితాలను రాబట్టడం కోసం అధ్యాపక బృందం విద్యార్థులకు నూతన పద్ధతిలో బోధన అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి, ప్రిన్సిపల్ ప్రొ. ఎన్. రమణ అసోసియేట్ అధ్యాపకురాలులు డాక్టర్ సిహెచ్ రాధిక,డాక్టర్ సుమలత,అధ్యాపకులు డా. ఎం.డి. ఆసిమ్ ఇక్బాల్, డా. వి. మహేందర్, డా. ఎన్. సత్య ప్రసాద్ తో పాటు కళాశాల అధ్యాపక బృందం హాజరై అలుమ్నీలను వారి విజయాలు సేవలకు గాను సన్మానించారు. ఈ కార్యక్రమం అలుమ్నీ విద్యార్థుల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, విద్యార్థులను కెరీర్ అభివృద్ధి నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టేలా ప్రేరేపించింది.

# తెలంగాణలో బీజేపీకి ఓటు అడిగే హక్కే లేదు

**మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో, డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 2029 ఎన్నికల్లో బీజేపీ గెలుపు కుట్రలు చేస్తుంది.**
**జనగణన, డిలిమిటేషన్ పేరుతో మహిళల ఆశలను రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకోవడం సిగ్గుచేటు**
**మహిళలపై కపట ప్రేమ నటిస్తున్న బీజేపీ... మహిళా రిజర్వేషన్‌ను 2024లో ఎందుకు అమలు చేయలేదు?**
**రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఉపేక్షించబోము**
**దేశ సమాఖ్య స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడుతూనే ఉంటాం**
**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**




**హన్మకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో బీజేపీ కూటమి తీసుకొస్తున్న బిల్లులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఎంపీలకు ముందస్తు సమాచారం లేకుండా, సరైన చర్చకు అవకాశం ఇవ్వకుండా హడావిడిగా ప్రవేశపెట్టడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు, ముఖ్యంగా ఇండియా కూటమి, ఏకతాటిపైకి వచ్చి బీజేపీ తీరును తిప్పికొడుతున్నాయని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, 2023లోనే అన్ని పార్టీల సమ్మతితో బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేసిందని, కానీ బీజేపీ ప్రభుత్వం 'జనగణన' 'డిలిమిటేషన్' పేర్లతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. "ఇది నిజంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అయితే 2024కే అమలు చేయాలి. కానీ అమలు చేయకుండా వాయిదా వేయడం వెనుక బీజేపీ రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయి" అని ఎంపీ స్పష్టం చేశారు. ఇదే సందర్భంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వందలాది బిల్లులు ఆమోదం పొందేలా చేసినప్పటికీ, మహిళా రిజర్వేషన్ బిల్లు ఎందుకు అమలు కాలేదో దేశ ప్రజలు ఆలోచించాలని కడియం కావ్య అన్నారు. "100 బిల్లులు పాస్ చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం... ఈ ఒక్క కీలకమైన బిల్లును అమలు చేయడంలో ఎందుకు వెనుకంజ వేసింది?" అని నిలదీశారు. డిలిమిటేషన్ అంశంపై ఎంపీ డా.కడియం కావ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముసుగుగా పెట్టుకుని, డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా రాజకీయ లాభాలు పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావిస్తూ, కుటుంబ నియంత్రణ పాటించి అభివృద్ధికి తోడ్పడిన సౌత్ రాష్ట్రాలను శిక్షించేలా డిలిమిటేషన్ చేయడం సరికాదన్నారు. దేశ జీడీపీలో గణనీయమైన వాటా ఇస్తున్న దక్షిణాదిని కేంద్రం చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రాజకీయ శక్తులు బీజేపీకి లొంగిపోతూ, దక్షిణాది ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో పార్టీలు అతీతంగా అన్ని దక్షిణాది రాష్ట్రాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే శక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "డిలిమిటేషన్ పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలి... రాజ్యాంగాన్ని, సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకోవాలి" అని కడియం కావ్య స్పష్టం చేశారు. మహిళా సాధికారత విషయంలో కాంగ్రెస్ పార్టీ చరిత్రే సాక్ష్యమని పేర్కొంటూ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లోకి తీసుకువచ్చారని, తరువాత పి.వి. నరసింహారావు కాలంలో వాటిని మరింత బలోపేతం చేశారని వివరించారు. ఇక పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై స్పీకర్‌ను కలిసి రికార్డుల నుంచి తొలగించాలని కోరినట్లు తెలిపారు..కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ విషయంపై స్పందించకపోవడం దురదృష్టకరమని, తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై బీజేపీ నాయకులు మౌనం ఎందుకు పాటిస్తున్నారని ప్రశ్నించారు "బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మకూడదు. మహిళా రిజర్వేషన్ పేరుతో రాజకీయ లాభాలు పొందాలనే కుట్రను గుర్తించాలి. తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు" అని కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) 2005 పౌరులకు శక్తివంతమైన ఆయుధం

**తెలంగాణ రాష్ట్ర జై భీమ్ టీవీ న్యూస్ పేపర్ క్రైమ్ బ్యూరో - అనిల్ కాందారి**





**హైద్రాబాద్, 19 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రజాస్వామ్యంలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనకు బలమైన పునాది వేసిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) 2005 పౌరులకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే శక్తివంతమైన సాధనంగా మారింది. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలు ప్రభుత్వ వ్యవస్థపై మరింత అవగాహన పొందడంతో పాటు, అవినీతి మరియు నిర్లక్ష్యాన్ని వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చట్టం ప్రకారం ప్రతి భారత పౌరుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ నిధులు పొందే సంస్థలు, విద్యాసంస్థల నుండి అవసరమైన సమాచారాన్ని పొందే హక్కు కలిగి ఉన్నారు. సమాచారం కోరే వ్యక్తి తన వ్యక్తిగత వివరాలు లేదా కారణం చెప్పాల్సిన అవసరం లేదని చట్టం స్పష్టం చేస్తోంది. విద్యార్థి, ఉద్యోగి, మహిళ, సామాన్య పౌరుడు---ఎవరైనా ఈ హక్కును వినియోగించుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర జై భీమ్ టీవీ న్యూస్ పేపర్ క్రైమ్ బ్యూరో అనిల్ కాందారి తెలిపారు. సమాచారం పొందేందుకు సంబంధిత శాఖలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పిఐఓ)కు దరఖాస్తు సమర్పించాలి. సాధారణంగా ?10 ఫీజుతో దరఖాస్తు చేయవచ్చు. అయితే బీపీఎల్ వర్గాలకు ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. దరఖాస్తు చేసిన తర్వాత సాధారణ విషయాల్లో 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వాల్సి ఉండగా, అత్యవసర లేదా జీవన హక్కుకు సంబంధించిన అంశాల్లో 48 గంటల్లో సమాచారం అందించాల్సి ఉంటుంది. తప్పు శాఖకు దరఖాస్తు వెళ్లినట్లయితే, 5 రోజుల్లో సంబంధిత శాఖకు మార్పిడి చేయాల్సిన నిబంధన ఉంది. ఆర్టీఐ చట్టం ద్వారా కార్యాలయ రికార్డులు, ఫైల్ నోట్స్, డాక్యుమెంట్లు, టెండర్లు, కాంట్రాక్టులు, బడ్జెట్ ఖర్చులు, అధికారిక నిర్ణయాలు, విధానాలు వంటి విస్తృత సమాచారాన్ని పొందవచ్చు. దీనివల్ల ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజలకు స్పష్టత పెరుగుతుంది. అయితే దేశ భద్రతకు హాని కలిగించే అంశాలు, వ్యక్తిగత గోప్యత, కోర్టు విచారణలో ఉన్న కేసులు, వ్యాపార రహస్యాలు వంటి సమాచారం మినహాయింపులో ఉంటాయి. సమాచారం ఇవ్వడంలో ఆలస్యం లేదా నిరాకరణ జరిగితే సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌పై రోజుకు ?250 చొప్పున గరిష్టంగా ?25,000 వరకు జరిమానా విధించే నిబంధన ఉంది. ఇది అధికారులపై బాధ్యతను పెంచే కీలక చర్యగా భావిస్తున్నారు. ఒకవేళ సమాచారం సంతృప్తికరంగా లేకపోతే, పౌరులు 30 రోజుల్లో ఫస్ట్ అప్పీల్, తదుపరి 90 రోజుల్లో సమాచార కమిషన్ వద్ద సెకండ్ అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. గ్రామ పంచాయితీల నుండి కేంద్ర ప్రభుత్వ శాఖల వరకు అన్ని స్థాయిల్లో ఈ చట్టం అమలవుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ హక్కులను సాధించడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తోంది. పథకాల అమలు, నిధుల వినియోగం, పనుల నాణ్యతపై ప్రజలు నేరుగా ప్రశ్నలు వేయగలుగుతున్నారు. సమాచార హక్కు చట్టం అమలుతో ప్రభుత్వంలో పారదర్శకత పెరిగి, అవినీతి తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రజలలో చైతన్యం కూడా పెరిగిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ చట్టాన్ని సమర్థంగా వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రతి పౌరుడు ఆర్టీఐ హక్కును తెలుసుకొని వినియోగించుకోవాలి. అదే నిజమైన ప్రజాస్వామ్య బలం అని అనిల్ కాందారి పిలుపునిచ్చారు.

# అక్షయ తృతీయ సందర్భంగా స్కోప్ సంస్థ "విజిలెన్స్ డే" నిర్వహణ




**జనగాం / జై భీమ్ న్యూస్ :**

జనగాం, యాదాద్రి, సంగారెడ్డి భువనగిరి జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) అక్షయ తృతీయ సందర్భంగా "విజిలెన్స్ డే" కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం, బాల్య వివాహ నిరోధక అధికారులు ( సీఎం పీవో లు), ఆశా వర్కర్లు మద్దతు తెలిపారు. స్కోప్ సంస్థ, జిల్లా యంత్రాంగం, పంచాయతీలు, పాఠశాలలు , మత నాయకులతో కలిసి గ్రామాలు, పాఠశాలలు, ప్రజా స్థలాల్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. ఈ సందర్భంగా వేలాది మంది ప్రజలతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రమాణాలు చేయించారు. ఈ సందర్భంగా స్కోప్ డైరెక్టర్ డా. బండి సాయన్న మాట్లాడుతూ, "బాల్య వివాహం ఒక తీవ్రమైన నేరం. అక్షయ తృతీయ వంటి శుభదినాల పేరుతో దీనిని సమర్థించలేము. జిల్లా యంత్రాంగం, పౌర సమాజ సంస్థల అప్రమత్తత వల్ల ఇటువంటి వివాహాలు గణనీయంగా తగ్గాయి. అయితే పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు. బాల్య వివాహ నిరోధక చట్టం (పిసిఎంఎ,2006) ప్రకారం, బాల్య వివాహాలలో పాల్గొనే వారందరికీ శిక్షలు విధించబడతాయని ఆయన పేర్కొన్నారు. స్కోప్ సంస్థ, దేశవ్యాప్తంగా పనిచేస్తున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్‌వర్క్‌లో భాగస్వామిగా, బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తోంది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి





**నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు.**

**రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి**

**ములుగు / జై భీమ్ న్యూస్ :**

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై, అవగాహన కల్పించేల చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారులు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నిర్లక్షం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు. పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్టేజ్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాసి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా డిపిఆర్ఓగా ప్రేమలత బాధ్యతల స్వీకారం



**వరంగల్, 19 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా సమాచార మరియు ప్రజాసంబంధాల అధికారి (డిపిఆర్ఓ)గా ప్రేమలత బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన బదిలీలలో భాగంగా ఆమెను ఈ పదవికి నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రేమలత మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులభంగా చేరేలా సమాచారాన్ని సమర్థవంతంగా చేరవేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడానికి మీడియాతో సమన్వయం చేస్తూ పారదర్శకంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా, జిల్లా స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పిస్తూ, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అధికార యంత్రాంగం, మీడియా ప్రతినిధులతో కలిసి పనిచేసి సమాచార ప్రసారంలో కొత్త మార్గాలను అన్వేషిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, మీడియా ప్రతినిధులు ప్రేమలతకు శు భాకాంక్షలు తెలిపారు.

## కోర్టు దిక్కరణ కేసులో ఆర్డీవోకు జైలు శిక్ష

**రాజేంద్రనగర్ ఆర్డీవో కొప్పుల వెంకటరెడ్డికి నెల రోజుల జైలు శిక్ష, 2వేల జరిమానా విధించిన న్యాయస్థానం**

**భూవివాదంలో కోర్టు ఉత్తర్వులు పాటించకపోవడమే కారణం**

**అప్పీలు కోసం తీర్పు అమలును రెండు వారాలు నిలిపివేత**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కోర్టు ధిక్కరణ కేసులో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్డీవో కొప్పుల వెంకట్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు నెల రోజుల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. అప్పీలు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు వారాలు అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్‌లోని 74.97 ఎకరాల భూమిపై వివాదం నడుస్తోంది. ఈ భూమికి సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆర్డీవో వెంకట్‌రెడ్డి నిర్దిష్ట గడువులోగా అమలు చేయలేదు. దీనిపై భూమి యజమాని నవాబ్ మహ్మద్ యూసుఫుద్దీన్ ఖాన్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి, కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే ధిక్కరించారని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో వెంకట్‌రెడ్డికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్ష**

**సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ట్వీట్**

**హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్.. "పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కల్యాణ్ బాబు ఆరోగ్యం నిలకడగా ఉంది

**సోదరుడి ఆరోగ్య పరిస్థితిపై చిరంజీవి అప్ డేట్**

**గత శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురైన పవన్ కల్యాణ్**

**శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో శస్త్రచికిత్స**

**పవన్ కోలుకుంటున్నాడంటూ చిరంజీవి ట్వీట్**

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన పవన్ కల్యాణ్‌కు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన సోదరుడి ఆరోగ్యంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా ఉన్నారు. వేగంగా కోలుకుంటున్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదు" అని చిరంజీవి తన పోస్టులో పేర్కొన్నారు. పవన్ తిరిగి సాధారణ కార్యకలాపాల్లోకి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చని వైద్యులు సూచించినట్లు తెలిపారు. పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రార్థనలు చేసిన అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ చిరంజీవి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయనకు సంపూర్ణ శక్తి, సాంత్వన చేకూరాలని మనమందరం ఆకాంక్షిద్దామని పిలుపునిచ్చారు.

## హైదరాబాదులో ఈదురుగాలులు, వడగళ్ల వాన బీభత్సం

**హైదరాబాద్‌లో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన**

**గాలివాన ధాటికి నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు**

**హైదరాబాద్ నగరానికి రాత్రి 7 గంటల వరకు వర్ష సూచన**

**మేడ్చల్, రంగారెడ్డి సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో ఆదివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండలు మండిపోగా, మధ్యాహ్నం తర్వాత ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చాలాచోట్ల వడగళ్లు కూడా పడటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి చింతల్, పద్మనగర్ ప్రాంతాల్లో ఒక భారీ చెట్టు వేర్లతో సహా కూలిపోయింది. దీని ప్రభావంతో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో పలు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, సికింద్రాబాద్, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్, నిజాంపేట, బాలానగర్ సహా నగరంలోని అనేక ప్రాంతాల్లో వడగండ్ల వాన ప్రభావం చూపింది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో రాత్రి 7 గంటల వరకు భారీ వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

## విజయవాడ నుంచి హజ్ యాత్రకు చివరి బృందం..

**జెండా ఊపి సాగనంపిన మంత్రి ఫరూఖ్**

**విజయవాడ నుంచి సౌదీకి బయల్దేరిన రెండో విడత హజ్ యాత్రికులు**

**జెండా ఊపి యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూఖ్**

**సీఎం చంద్రబాబు ఆదేశాలతో యాత్రికులకు ఘనంగా ఏర్పాట్లు చేశామన్న మంత్రి**

**అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి స్థలం కేటాయించామని వెల్లడి**

**విజయవాడ నుంచి రెండు విడతల్లో మొత్తం 333 మంది యాత్రికుల పయనం**



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే రెండో, చివరి బృందం ఆదివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సౌదీ అరేబియాకు బయల్దేరింది. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ ఈ బృందానికి జెండా ఊపి శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 177 మంది యాత్రికులు ఈ విడతలో పవిత్ర యాత్రకు పయనమయ్యారు. వారి ప్రయాణం విజయవంతంగా, ప్రశాంతంగా సాగాలని మంత్రి ఆకాంక్షించారు. శనివారం తొలి విడతలో 156 మంది యాత్రికులు బయల్దేరిన విషయం తెలిసిందే. దీంతో విజయవాడ నుంచి రెండు విడతల్లో కలిపి మొత్తం 333 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్లారు. యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలోని ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హజ్ క్యాంపు నుంచి వీరంతా విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యాత్రికుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు ఘనంగా చేశామని తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి పవిత్ర యాత్రలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి స్థలం కేటాయించారని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో భవిష్యత్తులో యాత్రికుల సంఖ్యను ఐదు రెట్లు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సౌదీలో ఎండల తీవ్రత దృష్ట్యా యాత్రికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సమయపాలన పాటించాలని, వసతి కేంద్రాల్లో గ్యాస్ స్టవ్‌ల వాడకంపై నిబంధనలను తప్పక పాటించాలని హితవు పలికారు. ఈ ఏడాది ఏపీ నుంచి మొత్తం 2,005 మంది హజ్ యాత్రకు వెళ్తుండగా, మిగిలిన వారు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ పాషా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కోడి " ఇ "కలకు కొత్త కలర్

**హాస్టల్స్ అవినీతిపై భిన్న అభిప్రాయాల వెల్లువ**
**ఉన్నతాధికారుల కాళ్ళవేళ్ళాపడి కమిటీలో "ఇ"రికిన ఇస్తారు**
**ఆచార్య ప్రసాద్ కమిటీ నివేదిక తర్వాత బిల్స్ సెటిల్మెంట్ ఉత్త భూటకం**
**అవినీతి చేసిన హాస్టల్ డైరెక్టర్ ను వదిలేసి జేడీలను వేధిస్తున్నారు**
**మొదట ఇస్తారు అవినీతి కమిటీ నివేదికను తెప్పించండి**
**ఇస్తారుపై వేయబడిన కమిటీ నివేదికను మాయం చేసినోళ్ళను కఠినంగా శిక్షించాలి**
**క్రమశిక్షణ కలిగిన ముగ్గురు కమిటీ సభ్యులు తప్పుడు బిల్స్ కు తలొగ్గుతున్నారా !**
**పాత బిల్స్ కు కొత్త కలర్ వేసిన మూర్ఖుడు ఎవరు**
**దొంగ బిల్స్ సిద్ధపాటు జంతుపనేనా**
**"హాస్టల్స్ అవినీతిపై జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు"**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్ నిర్వహణలో గత ఏడు సంవత్సరాలుగా విద్యార్థుల డిపాజిట్ రికార్డులను, రిజిస్టర్ లను వాటి ఆధారాలను మాయం చేసిన అధికారులను వదిలేసి పాత డైరెక్టర్ల అవినీతిని కప్పిపుచ్చుతూ కాకతీయ విశ్వవిద్యాల అధికారులు చేస్తున్న హంగామా అంతా ఇంకా కాదు.హాస్టల్ నిర్వాహణలో తప్పులు జరిగిన ఒప్పులు జరిగిన అవినీతి జరిగిన అక్రమాలు జరిగిన నిజాయితీ జరిగిన పూర్తి బాధ్యత డైరెక్టర్లు మాత్రమే వహించాల్సి ఉంటుండగా డైరెక్టర్ల హోదాలో ఏడు సంవత్సరాలుగా హాస్టల్స్ విలువైన సొమ్మును లెక్కలేనంతగా దోచుకొని ప్రస్తుతం మాకేం సంబంధం లేదంటూ నిజాయితీపరులమని నిరూపించుకోవడం కోసం ఒకవైపు క్షేత్రస్థాయి అవినీతికి పాల్పడిన మాజీ డైరెక్టర్ ఇస్తారు కాకతీయ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులను కాళ్ళా వేళ్ళాపడి మొత్తం మీదుగా కమిటీలో తన పేరు రాయించుకొని తనపై జరిగిన పాత విచారణ కమిటీ నివేదిక బయటకు రాకుండా ప్రస్తుతం ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరుగుతున్న విచారణ కమిటీ సభ్యులలో నిజాయితీపరుల పక్షాన కూర్చుండి విచారణ సభ్యునిగా ఉంటే తన అవినీతి తన అక్రమాలు మచ్చుకు కూడా బయటకు రాలేవనే ఏకైక ఉద్దేశంతో కేయూ వీసీ కేయూ రిజిస్ట్రార్ లను బొల్తా కొట్టించి కమిటీలో చేరిపోయాడు.ప్రస్తుతం అవినీతిని విచారిస్తున్న కమిటీ సభ్యులు జంతు శాస్త్రంలో కూర్చుండి ఇస్తారు డైరెక్షన్లో తప్పుడు బిల్లు సిద్ధం చేసిన నిరంజన్ రెడ్డి కాగితాలపై వాటి బిల్స్ నెంబర్లను విచారిస్తూ అన్ని ఓకే అనే విధంగా అవినీతిని మాయం చేసే ప్రయత్నం చేస్తున్నట్లుగా విశ్వవిద్యాలయ సమాజం తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తుంది.కేవలం కమిటీ సభ్యునిగా ఉంటే చాలు హాస్టల్స్ ఏడు సంవత్సరాల అవినీతిని నామరూపం లేకుండా ఉన్నతమైన భావాలు కలిగిన కమిటీ సభ్యులైన మిగతా అధికారులతో నివేదిక రాయించుకుంటే తన జీవితం ధన్యము అవుతుందని తన అవినీతిని ఎవడు పసిగట్టలేడని ఎగిసెగిసి పడుతున్న ఇస్తారు పాత అవినీతి 100 శాతం బయటకు పొక్కడం ఖాయం ఇస్తారు చిప్పకూడు తినడం ఖాయమన్న సంగతిని అధికారులు కమిటీ సభ్యులు విశ్వవిద్యాలయం గురుతేరగాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలు ఘంటాపదంగా హెచ్చరిస్తున్నాయి.ఇస్తారుని అంత దర్జాగా కమిటీలో పెట్టుకున్నప్పుడు ఇస్తారుపై ఆచార్య డేవిడ్ కమిటీ వేసిన నివేదికను తెప్పించి విచారించాల్సిన బాధ్యత, చూడాల్సిన బాధ్యత చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రస్తుత కమిటీ సభ్యులపై ప్రస్తుత కేయూ ఉన్నతాధికారులపై లేదా అంటూ విద్యార్థులు సూటిగా అడుగుతున్నారు.ఒక వర్గం అధికారపక్షం తప్పులు చేస్తే మరో అధికార పక్షం సవరించుకుంటూ పోతే యూనివర్సిటీ అవినీతిని పసిగట్టేది ఎవడంటూ విశ్వవిద్యాలయం మదన పడుతుంది.ఒకవైపు కేయూలో ఏడు సంవత్సరాలుగా హాస్టల్స్ విధానం అవినీతి కుబేరులను తయారు చేసిందని వాటి వల్ల ఏడు సంవత్సరాలుగా డైరెక్టర్లుగా కొనసాగిన హాస్టల్ డైరెక్టర్స్ లలో ఆచార్య పెదమళ్ళ శ్రీనివాసరావు,ఆచార్య వెంకయ్యను మినహాయిస్తే,మిగతా డైరెక్టర్లు అవినీతి సొమ్మును కుమ్మకున్నారని వేలసార్లు విద్యార్థులు ధర్నా చేసిన సంగతిని ఉన్నత అధికారులు రెప్పపాటులో మర్చిపోతున్నారు.ఆచార్య ప్రసాద్ కమిటీ నివేదికను,ప్రస్తుతం విచారణ చేపడుతున్న అధికారుల నివేదికను,విశ్వవిద్యాలయ అధికారులు వాళ్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవడం కోసం ఏడు సంవత్సరాల హాస్టల్స్ పరిపాలనపై సిబిఐ విచారణకు ఆదేశించాలని విద్యార్థి సమాజం డిమాండ్ చేస్తున్నాయి.ప్రభుత్వం అంటే భయం లేదు కేయూ ఉన్నతాధికారులు అంటే ఏమాత్రం చలనం లేని కీచక పర్వం కేయూని ఇంత మూర్ఖంగా నాశనం చేయాలో చేస్తూనే అలాంటి నాశనంలో ఉన్నతమైన భావాలు కలిగిన అధికారులు అందరిని పాత్రలను చేసుకుంటూ పోతూ ఉండడం విశ్వవిద్యాలయ హాస్టల్ అవినీతికి హద్దులు లేకుండా పోతుంది.హాస్టల్స్ మాజీ డైరెక్టర్ ఎల్.పి రాజ్ కుమార్ జేడీలకు అడ్వాన్సులు ఇవ్వడం కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్స్ డైరెక్టర్ విధానాలకు పూర్తి విరుద్ధమని తెలిసినప్పటికీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ సంగతిని ఒక్క కమిటీ సభ్యుడు పసిగట్టకపోవడం విడ్డూరంగా ఉంది.పైగా జాయిన్ డైరెక్టర్లకు కొట్టిన డబ్బులు తనతోపాటు కేర్ టేకర్స్కు కొట్టించుకొని బిల్స్ మాత్రం జాయింట్ డైరెక్టర్స్ సెటిల్ చేయాలని హుకుంజారి చేసిన విధానం తీవ్రమైన అవినీతికి పాల్పడినట్లు చేసిందని విశ్వవిద్యాల సమాజం భావిస్తుంది.కమిటీ విచారణ చేస్తున్న తీరును పరీక్షిస్తుంటే కొండను తవ్వి ఎలుకను కాదు కదా "ఇ"కను కూడా పట్టేట్లుగా లేదని స్పష్టంగా తేటతెల్లమవుతుంది.ఇంతకు పూర్వమే ఒక కమిటీ నివేదిక పూర్తయి కేయూ రిజిస్ట్రార్ కార్యాలయానికి సమర్పించబడినప్పటికీ అట్టి కమిటీ నివేదిక ఆధారంగా హాస్టల్స్ అవినీతిపై సంబంధిత ప్రభుత్వ అధికార సంస్థచే తగినంత లోతైన విచారణ చేపట్టి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మరో కమిటీ వేసి అవినీతి జరగలేదని నిరూపించుకుంట కొరకు ఆలస్యంగా సిద్ధపాటు చేసుకున్న జంతు లెక్కల ఆధారాలను టిక్కులు పెట్టుకుంటూ మాజీ హాస్టల్ డైరెక్టర్ గొప్పతనాన్ని అవినీతి జరగలేదని నిరూపించుకోవడం కోసం ఎంతటి తహతలాడుతున్నారో ఇప్పటికే తెలిసిపోతున్నట్లుగా ఉంది.ఒక అవినీతిపరుడు మరో అవినీతి లెక్కలను పెన్ను పెట్టి గీసే స్థాయికి యూనివర్సిటీ పరిపాలన దిగజారడం ఎంతటి సిగ్గుకరమో ప్రభుత్వం అర్థం చేసుకోలేక పోతుంది.జాయింట్ డైరెక్టర్లు 18 నెలల పాటు హాస్టల్ డైరెక్టర్ ఎల్ పి రాజకుమార్ హయాంలో అడ్వాన్సుల రూపంలో తీసుకున్నటువంటి పూర్తి సొమ్ము సుమారుగా 30 లక్షల వరకు ఉండకపోగా 18 నెలల పాటు హాస్టల్లో జరిగిన హాస్టల్ నిర్వహణ కోసం ఖర్చు చేసిన సొమ్ము కోట్ల రూపాయల్లో ఉంటుండగా వాటికి బాధ్యులైన హాస్టల్ డైరెక్టర్ ను విచారించకుండా పైగా జేడిలకు కొట్టిన డబ్బులన్ని రిటర్న్ కొట్టించుకొని మింగేసిన అవినీతి ప్రబుద్ధునికి మర్యాదనిస్తూ మిగతా వాళ్లకు ఇవ్వలేకపోవడం ఎంతో విడ్డూరం.కమిటీ సభ్యులు జాయిన్ డైరెక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను వేధిస్తూ వాళ్లను మాత్రమే భూచిగా చూపెట్టి ఏడు సంవత్సరాలుగా హాస్టల్స్ సొమ్మును దోపిడీకి పాల్పడ్డ డైరెక్టర్లను అందరిని అవినీతి అక్రమాలపై చర్యలు జరగకుండా మినహాయింపు చేస్తుండడం కమిటీ సభ్యులు నిజాయితీ విలువలు హాస్టల్స్ డైరెక్టర్ల అవినీతికి తాకట్టు పడ్డట్టుగా ఉన్నట్లు భావించాల్సి వస్తుంది.ఒక మనోహర్ ఒక వాసుదేవ రెడ్డి ఒక వెంకటరామ్ రెడ్డి ఇలాంటి ఆచార్యుల పేర్లు తలుచుకుంటూనే పరిజ్ఞానానికి కొదవలేని అధికారులుగా ఉన్నతమైన సామర్థ్యం కలిగి ఉన్నారని విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరికి తెలుస్తున్నప్పటికిని వాళ్ల చేతనే హాస్టల్ అవినీతిని మాయం చేయించే ప్రయత్నాలు జరుగుతుండడం బేశరదుగా విశ్వవిద్యాలయాన్ని హాస్టల్స్ అవినీతిని పక్కదారి పట్టించడం కోసమే నంటూ విద్యార్థులు బాధపడుతున్నారు. సుమారు 18 నెలల పాటుగా కొనసాగించబడిన మాజీ హాస్టల్ డైరెక్టర్ అవినీతిపర్వాన్ని ఎన్ని కోట్ల రూపాయలకు జీఎస్టీ మినహాయింపుతో కూడిన సాధరన బిల్లులను పెట్టినాడో వాటిని పసిగడుతూ హాస్టల్స్ నియమాలకు విరుద్ధంగా కొనసాగించిన పర్చేస్ కమిటీ అప్రూవల్స్ లేని విధానాన్ని హాస్టల్స్ డైరెక్టర్ మాజీ రిజిస్ట్రార్ అడ్వాన్స్ ల రూపంలో తీసుకున్న డబ్బులను వాటి లెక్కల ఆధారాలను క్షుణ్ణంగా విచారించి ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత కాకతీయ విశ్వవిద్యాలయ వీసీ రిజిస్ట్రార్లకు ఉందంటూ విశ్వవిద్యాలయ సమాజం గుర్తుచేస్తుంది.మొత్తం మీదుగా ఆచార్య ప్రసాద్ కమిటీ నివేదిక ఆధారంగా తప్పులు జరిగాయని అట్టి కమిటీ సభ్యులు సరిగా విచారణ చేపట్టలేదని బిల్స్ ఉన్నప్పటికిని పరిగణలోనికి తీసుకోలేదని మాజీ హాస్టల్ డైరెక్టర్ పాత కమిటీ చైర్మన్ ఆచార్య ప్రసాద్ కమిటీ సభ్యులకు అన్ని ఆధారాలు సమర్పించినప్పటికిని ప్రస్తుత కమిటీ విచారిస్తున్న బిల్స్ ని వాళ్ళు పరిగణలోనికి తీసుకోకుండా కావాలనే పక్కన పెట్టి విచారించినట్లుగా ప్రస్తుత కమిటీ భావిస్తున్నట్లు విశ్వవిద్యాలయంలో ఒక వినూత్నమైన సాంకేతిక చర్చ నడుస్తుంది.మొత్తం మీదుగా కమిటీల విచారణతో రెండు కమిటీలలో ఏదో ఒక కమిటీ సభ్యుడు ఈ అవినీతి పర్వంలో ఇరుక్కోక తప్పదు అనేది స్పష్టంగా తేలిపోతుండగా ఆడిట్ ఆఫీసర్ మొదలుకొని ఫైనాన్స్ ఆఫీసర్లలో ఎవరో ఒకరు తప్పుడు సంతకాలు చేస్తున్న పుణ్యాన పెన్షన్ పొందకుండా కేసుల్లో ఇరుక్కునే అవకాశం ఉందని ఇప్పటికే విద్యార్థి సంఘాలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.ప్రస్తుత కమిటీ సభ్యులకు నిష్పక్షపాతమైన నిజాయితీతో కూడిన విచారణ చేస్తున్నట్లు నమ్మకం ఉన్నట్లయితే ఏడు సంవత్సరాల హాస్టల్స్ నిర్వహణ విధానంలో హాస్టల్స్ డైరెక్టర్స్, కేర్ టేకర్ల తో పాటు హాస్టల్స్ కార్యాలయ సిబ్బంది(15 సంవత్సరాల పాటు హాస్టల్లోనే ఉంటున్న నిరంజన్ రెడ్డి, నవీన్) ఫోన్ పే గూగుల్ పే అకౌంట్ నెంబర్స్ సెల్ఫ్ చెక్కుల సొమ్ములను అధికార దుర్వినియోగానికి పాల్పడిన విధానాన్ని సిబిఐ విచారణకు సిఫారసు చేయించి కమిటీ నిజాయితీని చాటుకోవాలని కేయూ లోని నిజాయితీపరులంతా ప్రస్తుత కమిటీలో ఉన్న నిజాయితీపరులకు గుర్తు చేస్తున్నారు.ఎవరు ఎన్ని మొత్తుకున్నా ఎవరు ఎన్ని రాతలు రాసిన మేము అవినీతిపరునరులను రక్షించడానికి మాత్రమే ఉన్నామనుకునే ఏకపక్ష వ్యవహారాన్ని ప్రదర్శించినట్లయితే ఇలాంటి అత్యుత్తమమైన ముగ్గురు కమిటీ సభ్యులు యూనివర్సిటీని యూనివర్సిటీ హాస్టల్ అవినీతిని అగాదంలోనికి నెట్టివేసి ఏమాత్రం కనబడకుండా చేసి దొంగ బిల్లులను కూడా ఎంత చక్కగా కలర్ వేసి నిజమని నమ్మించొచ్చో చెప్పకుండానే చేయకుండానే చేసి చూపించే విధంగా నివేదికలు సిద్ధపరచవచ్చనే నూతన సంకేతాన్ని విశ్వవిద్యాలయానికి పరిచయం చేసిన వాళ్లు అవుతారన్న సంగతిని మర్చిపోకూడదని సభ్య సమాజం గుర్తుచేస్తుంది.




# 'అద్రక్ కే పంజే' హాస్య చక్రవర్తి బబ్బన్ ఖాన్ కన్నుమూత

**కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స**
**'అద్రక్ కే పంజే' నాటకంతో గిన్నిస్ రికార్డు సాధించిన బబ్బన్ ఖాన్**
**హాస్యం ద్వారా సామాజిక సమస్యలపై చైతన్యం తెచ్చిన నటుడు**
**ఆయన మరణంతో హైదరాబాద్ నాటక రంగంలో ముగిసిన ఒక శకం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రముఖ హాస్యనటుడు, 'అద్రక్ కే పంజే' నాటకంతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన బబ్బన్ ఖాన్ (80ం) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో దశాబ్దాల పాటు నవ్వులు పూయించిన ఒక అద్భుత నాటక శకం ముగిసినట్లయింది. బబ్బన్ ఖాన్ పేరు చెప్పగానే వెంటనే గుర్తుకొచ్చేది 'అద్రక్ కే పంజే' నాటకం. 1965లో ప్రారంభమైన ఈ నాటకం, హైదరాబాదీ దక్కనీ ఉర్దూ యాసలో సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. ఈ నాటకంతో ఆయన అమెరికా, రష్యా, లండన్, జపాన్ సహా అనేక దేశాల్లో వేల ప్రదర్శనలు ఇచ్చారు. ఒకే నటుడు ఇన్ని ప్రదర్శనలు ఇచ్చినందుకుగాను ఈ నాటకం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. కేవలం హాస్యాన్ని పంచడమే కాకుండా, తన నాటకం ద్వారా సామాజిక సందేశాన్ని కూడా బబ్బన్ ఖాన్ బలంగా వినిపించారు. అధిక సంతానం వల్ల మధ్యతరగతి కుటుంబాలు పడే ఆర్థిక ఇబ్బందులను తనదైన శైలిలో, వ్యంగ్యంగా ప్రస్తావించేవారు. ఆయన సంభాషణలు, హావభావాలు సామాన్యుల జీవితాలకు అద్దం పట్టాయి. బబ్బన్ ఖాన్ మరణవార్తతో హైదరాబాద్ నాటక, కళా రంగాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. శనివారం మధ్యాహ్నం నగరంలోని శాంతినగర్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య షైలా ఖాన్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజం లక్ష్యంగా హనుమాన్ భక్తులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ




**కమలాపూర్, 19 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో కమలాపురం మండలం అంబాల గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములకు స్టీల్ ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏబీఏపీ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీఏపీ ఈసీ సభ్యుడు జక్కు మధుకృష్ణ తన స్వంత ఖర్చులతో హనుమాన్ భక్తులకు స్టీల్ ప్లేట్లు, ఇతర స్టీల్ సామగ్రిని అందజేశారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా మార్చే దిశగా స్టీల్ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జక్కు మధుకృష్ణ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వినియోగం అధికమవడంతో మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా ప్లాస్టిక్‌లో భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయి. అందుకే ప్రజలు ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ వంటి పర్యావరణానికి హానికరం కాని వస్తువులను వినియోగించాలి. మనం ఒక్కొక్కరం చైతన్యంతో ముందుకు వస్తేనే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించగలం. ఈ కార్యక్రమం ఆ దిశగా చిన్న ప్రయత్నం మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, ఏబీఏపీ రాష్ట్ర జోనల్ సెక్రటరీ కంకటి సాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బాలరాజ్, కోశాధికారి సుదర్శన్, ప్రముఖులు ప్రమోద్, వార్డ్ సభ్యుడు దూలం నిరంజన్, బి. ప్రవీణ్, హనుమాన్ స్వాములు గడ్డం శ్రీను, అంకటి వెంకటేశ్వర్లు, దేశిని రాము తదితరులు పాల్గొన్నారు. అలాగే హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ చర్యల ద్వారా గ్రామ స్థాయిలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి మార్గం సుగమం అవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ భద్రకాళీ దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





**వరంగల్, 19 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

చారిత్రక ఏకశిలానగరం వరంగల్‌లోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 19 నుండి 30 వరకు పది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు ఉత్సవాంగీకార ప్రార్థనలు జరిపి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. గణపతి పూజ, పుణ్యహవాచనం, నాంది, వాస్తుయాగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఉదయం గణపతి సేవ, సాయంత్రం సుబ్రహ్మణ్య సేవ నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఎంఎల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి విరాళంతో నిర్మించిన జర్మన్ పెండాల్స్‌ను ఆవిష్కరించారు. దేవాలయ ధర్మకర్తల మండలి కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. అంకురార్పణ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘం ఉభయదాతలుగా వ్యవహరించగా, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా సామగ్రిని సమర్పించారు. పలువురు ప్రముఖులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో చల్లటి నీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదం, పందిళ్లు వంటి ఏర్పాట్లు చేశారు. రేపు ఉదయం ధ్వజారోహణంతో ప్రధాన బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అధికారులు తెలిపారు.





# నా మాటలను వక్రీకరించారు.. నేను అలాంటి వాడిని కాదు: ప్రకాశ్ రాజ్

**రామాయణంపై తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ప్రకాశ్ రాజ్**

**కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ**

**తాను హిందూ వ్యతిరేకిని కాదని, అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టీకరణ**

**ప్రశ్నలకు బదులివ్వలేకే కొందరు నేతలు ఈ ముద్ర వేస్తున్నారని విమర్శ**

రామాయణం, హిందూ ధర్మంపై ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో నటుడు ప్రకాశ్ రాజ్ స్పందించారు. తన మాటలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు.ఇటీవల ఓ సాహితీ కార్యక్రమంలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని వదిలేసి, అందులోని కొన్ని భాగాలను మాత్రమే తీసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. తాను శ్రీరాముడిని కించపరిచానని, హిందువుల మనోభావాలను దెబ్బతీశానని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను అన్ని ధర్మాలను సమానంగా గౌరవిస్తానని, ఎవరినీ తక్కువ చేసే ఉద్దేశం తనకు లేదని తెలిపారు.సమాజంలోని లోపాలను ప్రశ్నిస్తున్నందుకే తనపై కొందరు రాజకీయ నాయకులు 'హిందూ వ్యతిరేకి' అనే ముద్ర వేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే తన గొంతు నొక్కేందుకు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం తాను పొలం పనులతో తీరిక లేకుండా ఉన్నానని, ఆ పనులు పూర్తయ్యాక ఈ విషయంపై మరింతగా మాట్లాడతానని ప్రకాశ్ రాజ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# కొత్త జానర్ ట్రై చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్... హారర్ అంటే హారరే!

మైత్రీ మూవీ మేకర్స్ నుంచి తొలి హారర్ సినిమా '418'


'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు

హారర్ కామెడీలకు భిన్నంగా పక్కా భయపెట్టే సినిమా అని ప్రకటన


కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో సూర్య రాజ్, చరణ్, ప్రీతి ప్రధాన పాత్రలు

రక్తం మరకలతో ఉన్న డోర్‌తో టైటిల్ పోస్టర్ విడుదల

టాలీవుడ్‌లో భారీ బడ్జెట్, కమర్షియల్ చిత్రాలకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పుడు కొత్త జానర్‌లోకి అడుగుపెట్టింది. తొలిసారిగా ఓ పక్కా హారర్ సినిమాను నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పకుడిగా వ్యవరించడం విశేషం. '418' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో రక్తం మరకలతో ఉన్న ఒక పాత తలుపుపై '418' అనే నంబర్ కనిపిస్తోంది. ఇది సినిమా కథాంశంపై ఉత్కంఠను రేకెత్తిస్తోంది. "హారర్ సినిమాల్లో నవ్వింది చాలు.. ఇక భయపడాల్సిన సమయం వచ్చింది" అనే ట్యాగ్‌లైన్‌ను పోస్టర్‌పై జతచేశారు. ఇటీవల కాలంలో హారర్ కామెడీలు ఎక్కువైన నేపథ్యంలో, ప్రేక్షకులకు అసలైన భయాన్ని పరిచయం చేసేందుకే ఈ సినిమాను తీస్తున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది.కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వంటి స్టార్ డైరెక్టర్ ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఆయన సినిమాల్లో ఉండే డార్క్ థీమ్, ఇంటెన్స్ మూడ్ ఈ హారర్ చిత్రానికి అదనపు బలం అవుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.





# రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్న దీపికా, రణ్‌వీర్.. వినూత్నంగా ప్రకటన!

**కుమార్తె దువా చేతిలో ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్‌తో వినూత్నంగా ప్రకటన**

**2024 సెప్టెంబర్‌లో మొదటి కుమార్తె దువాకు జన్మనిచ్చిన జంట**

**బాలీవుడ్ ప్రముఖులు, అభిమానుల నుంచి వెల్లువెత్తుతున్న విషెస్**

**2018లో ఇటలీలోని లేక్ కోమోలో అంగరంగ వైభవంగా జరిగిన వీరి వివాహం**

బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్ తమ జీవితంలోకి మరో చిన్నారికి స్వాగతం పలకబోతున్నారు. దీపికా రెండోసారి గర్భవతి అయినట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ శుభవార్తను వారు పంచుకున్న తీరు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో దీపికా ఒక క్యూట్ ఫొటోను పోస్ట్ చేశారు. ఆ ఫొటోలో వారి మొదటి కుమార్తె దువా, పాజిటివ్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్‌ను చేతిలో పట్టుకుని కనిపించింది. ఈ పోస్ట్‌కు దీపికా ఎలాంటి క్యాప్షన్ రాయకుండా కేవలం రెండు దిష్టిచుక్క ఎమోజీలను మాత్రమే జతచేశారు. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అవ్వగా, అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నటి భూమి పెడ్నేకర్ "కంగ్రాట్యులేషన్స్" అని కామెంట్ చేయగా, సమంత, పరిణీతి చోప్రా కూడా రెడ్ హార్ట్ ఎమోజీలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.2018 నవంబర్ 14, 15 తేదీల్లో ఇటలీలోని లేక్ కోమోలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్న ఈ జంటకు, 2024 సెప్టెంబర్ 8న మొదటి సంతానంగా కుమార్తె దువా జన్మించింది. "దువా అంటే ప్రార్థన అని అర్థం. మా ప్రార్థనలకు సమాధానంగా తను వచ్చింది" అంటూ అప్పట్లో వారు ఎంతో అర్థవంతమైన పోస్ట్ పెట్టారు. ఇప్పుడు దువా పుట్టిన ఏడాదిన్నర లోపే రెండో బిడ్డ రాక గురించి ప్రకటించడం విశేషం. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన 'గోలియోం కీ రాస్‌లీలా రామ్-లీలా' సినిమా సెట్స్‌లో వీరి ప్రేమకథ మొదలైంది. 2015లో మాల్దీవుల పర్యటనలో రణ్‌వీర్, దీపికాకు ప్రపోజ్ చేశారు. మూడేళ్ల పాటు తమ ఎంగేజ్‌మెంట్ విషయాన్ని రహస్యంగా ఉంచి, ఆ తర్వాత పెళ్లితో ఒక్కటయ్యారు. ఆన్-స్క్రీన్, ఆఫ్-స్క్రీన్ కెమిస్ట్రీతో ఎంతగానో ఆకట్టుకున్న ఈ జంట 'బాజీరావ్ మస్తానీ', 'పద్మావత్', '83' వంటి పలు విజయవంతమైన చిత్రాల్లో కలిసి నటించారు. ఇప్పుడు రెండో బిడ్డ రాకతో వీరి కుటుంబంలో ఆనందం రెట్టింపు అయింది.

# పంథా మార్చిన జక్కన్న.. మహేశ సినిమా షూటింగ్‌కు లాంగ్ బ్రేక్!

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త వెలువడింది. షూటింగ్ షెడ్యూళ్ల విషయంలో ఏమాత్రం రాజీ పడని జక్కన్న, ఈ సినిమా చిత్రీకరణకు ఏకంగా నెల రోజుల పాటు విరామం ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా నటీనటులు, సాంకేతిక బృందం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక భారీ సెట్‌లో మహేశ్ బాబుపై కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నేతృత్వంలో ఒక పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాట పూర్తి కాగానే, మే నెల మొత్తం షూటింగ్‌కు బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించారు. సాధారణంగా చిత్రీకరణలో విరామాలకు ఇష్టపడని జక్కన్న, యూనిట్ శ్రేయస్సు కోసం తన పంథా మార్చుకోవడం విశేషం. ఈ విరామ సమయంలో ఆయన పోస్ట్ ప్రొడక్షన్, వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ పనులపై దృష్టి సారించనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం.భారత సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో సుమారు రూ. 1400 కోట్లకు పైగా వ్యయంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'వారణాసి' ఒక గ్లోబ్‌ట్రోటింగ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రమని, కథాంశం క్రీస్తు శకం 512 నుంచి భవిష్యత్తులోని 2027 వరకు సాగుతుందని తెలుస్తోంది. సోషియో-ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ అంశాలతో ఇది ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రను హనుమంతుడి లక్షణాల స్ఫూర్తితో రాజమౌళి డిజైన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.మహేశ్‌కు జోడీగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ప్రకాశ్ రాజ్ కూడా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రత్యేకంగా 1.43:1 ×మీూశ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్న తొలి నాన్-ఇంగ్లీష్ చిత్రంగా 'వారణాసి' రికార్డు సృష్టించనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాను 2027 ఏప్రిల్ 7న శ్రీరామనవమి కానుకగా ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

